విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 20, మే 2025

ప్రజా సమస్యలను పరిష్కరించండి

పీజీఆర్ఎస్ దరఖాస్తులకు ఖచ్చితమైన పరిష్కారం చూపండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే ఏ విధంగా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో ఆలోచించాల న్నారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 49 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నిం టివి నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్‌లో వున్న 62అర్జీలను త్వరిత గతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రా య సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 43.15శాతం సేకరించడం జరిగిందని పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.

టీకా ఒక్కటే నివారణ మార్గం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తట్టు-రూబెల్ల వ్యాధి నివారణకు టీకా తీసుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంతరం నేషనల్ జీరో మీజిల్స్-రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తట్టు-రూబెల్లా నివారణకు టీకా ఒక్కటే మార్గమన్నారు. 9నెలల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ 1, ఎంఆర్ 2వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తట్టు- రూబెల్లా వ్యాధిని రూపు మాపేందుకు గాను నేషనల్ జీరో మీజిల్స్ రుబెల్లా ఎలిమినేషన్ క్యాంపెయిన్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందుకు గాను 0-5సం.ల పిల్లలకు తప్పనిసరిగా 3 టీకాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 0-5 సం.ల పిల్లలు 2,34,282 మంది ఉన్నారని, అందులో (9-59నెలల) వారికి 27, 540 మందికి, రెండవ టీకా 26,410 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. చాలా మంది రెండు టీకాలు మాత్రమే తీసుకొని ఆపేస్తున్నారని, అలా కాకుండా మొత్తం మూడు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అందుకు మొదటి విడత మే 26 నుండి 31వరకు, రెండవ రౌండు జూన్ 23 నుండి 28వరకు, మూడవ రౌండు జూలై 21 నుండి 26వ వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు జిల్లాలో ఉన్న చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.

వెయ్యిరెట్లు సంక్షేమాభివృద్ధి పాలన అందిస్తాం

ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని కృష్ణ తేజ ఫంక్షన్ హాల్ నందు సోమవారం మినీ మహానాడుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్లు భవనాల పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కడపలో జరగ బోయే మహానాడుకు సన్నాహక సదస్సుగా నేడు కోవెలకుంట్లలో నిర్వహిస్తున్న మినీ మహానాడులో గత ఏడాది కాలంగా జరిగిన అభివృద్ధి, గత 5ఏళ్ల పాటు జరిగిన దౌర్జన్యాలపై మంత్రి ప్రస్తావించారు. 2024ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజ కవర్గంలో టీడీపీ గెలిచి తీరాలనే ఆలోచనతో, కార్యకర్తలు తామే అభ్యర్థులు అనే విధంగా పోరాటం చేసి, సాధించిన గెలుపు ఇది. నేడు ఈ పదవిలో తాను ఉన్నానంటే దానికి కార్యకర్తలుగా మీరు పడ్డ కష్టమే కారణం. మీ అందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను. ప్రభుత్వంలో చాలా కీలకమైన ఆర్ అండ్ బీ, ఐ అండ్ ఐ శాఖలు ఎంతో గౌరవంతో తనకు కేటాయించిన ముఖ్యమంత్రికి ధన్యావా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రామ్నాథ్ రెడ్డి, ప్రపంచ ఆర్యవైశ్య సంఘం సభాధ్యక్షులు టంగుటూరి సీనయ్య, కాత్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, గువ్వల సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, పెండేకంటి కిరణ్, పేరు సోముల సురేష్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, వి ఆర్ లక్ష్మిరెడ్డి, చల్లా విజయభాస్కర్ రెడ్డి, ఉగ్రసేనారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డోన్ సత్తా చాటాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : దేశంలో డోన్ సత్తా చాటాలని బుగ్గన అమర్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి స్వర్గీయ రావు బహదూర్ శేషారెడ్డి 139 వ జయంతి సందర్భంగా డోన్ పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం లో అమర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి ఉత్తమ పౌరులుగా పిల్లలు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు ,ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి ,జడ్పిటిసి రాజకుమార్ , నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ ,మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ,నియోజవర్గ యూత్ అధ్యక్షుడు రాజ వర్ధన్ ,దినేష్ గౌడ్, డోన్ మండలం అధ్యక్షులు సోమేష్ యాదవ్ ,పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ ,కౌన్సిలర్లు నాగేంద్ర మూర్తి,ఆర్ట్ రమణ, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఎస్సై నియామకం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు ఎస్సై విష్ణు నారాయణ బదిలీ తర్వాత సుదీర్ఘ కాలం 50రోజుల తర్వాత ఎట్టకేలకు ఎస్సైగా బి.సురేష్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నంద్యాల టూ టౌన్ఎస్సైగా పనిచేస్తున్న బి.సురేష్ బదిలీపై వెలుగోడు మండలానికి వచ్చారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక శక్తులను అణిచి వేయడానికి కృషి చేస్తానని,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పలువురు నాయకులు, పత్రికా విలేకరులు ఎస్సైకు అభినందనలు తెలిపారు.

హరి వరంలో దేవాలయ భూములు వేలం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని హరివరం గ్రామంలో సోమవారం వినాయక జనార్ధన స్వామి, రామలింగేశ్వర స్వామి దేవస్థానంలకు చెందిన 90ఎకరాల 96 సెంట్లు భూమిని ఎండోమెంట్ అధికారుల సమక్షంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ అధికారి చంద్రుడు మాట్లాడుతూ హరివరం గ్రామంలో 2025 26 సంవత్సరానికి గాను ఒక సంవత్సరం పాటు కౌలుకు వేలం వేయడం జరిగిందని ఆయన అన్నారు. గత సంవత్సరం 16,80,000 రూపాయలు రైతులు కౌలుకు వేలంపాటలు దక్కించుకోగా ఈ సంవత్సరం 17లక్షల 66వేల రూపాయలు రైతులు వేలంపాటలు దక్కించుకున్నారని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 86వేల రూపాయలు ఆదాయం వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం సోమవారం అత్యంత వైభవంగా చేసారు.శ్రావణ నక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామస్థులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఉభయ దాతలు విశ్రాంత విద్యుత్ ఉద్యోగి సుబ్బరాయుడు దంపతులు, కుటుంబ సభ్యులచే వెంకటేశ్వర స్వామీ కళ్యాణం అత్యంత కమనీయంగా నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో పులి ఓబులరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామనరసింహారెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, నరసింహారెడ్డి, మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాలను తనిఖీలు చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలో ఉన్న సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను, మందులను విక్రయిస్తున్న దుకాణాల యజమాన్యాలపై తగులు చర్యలు తీసుకుని వాటి లైసెన్స్ రద్దు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, సీపీఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసిల్దార్ శ్రీనివాసులుకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలు అవుతున్న క్రమంలో నియోజవర్గ వ్యాప్తంగా రైతులు సాగు చేసే మొక్కజొన్న, పత్తి, వరి, మిరప తదితర పంటల విత్తనాలను పట్టణ కేంద్రంగా సీడ్స్ దుకాణాలు విక్రయించడం జరుగుతుందని ఇప్పటికే సీడ్స్ దుకాణాలలో, గోదాముల్లో దిగుమతి చేసుకుంటున్నా వివిధ రకాల కంపెనీలకు చెందిన సీడ్స్ విత్తనాలను వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించి నమూనాలను సేకరించి పరీక్షించిన తర్వాతే రైతులకు అమ్మాలన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతే చూస్తూ ఊరుకోమనీ రైతులపక్షాన సిపిఐ ఉంటుందన్నారు. అనుమతులు లేని విత్తనాలను, మందులను సరఫరా చేసే దుకాణాల యజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటి లైసెన్స్ రద్దు చేయాలని కోరారు.

50 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు : వరికి ముందు పొలంలో పచ్చిరొట్ట సాగు చేసుకోవాలని ఏఓ పవన్ కుమార్ రైతులకు సూచించారు. 50 శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలు ఆర్బీకేలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోమవారం స్థానిక రైతు సేవ కేంద్రంలో రైతులకు పంటల సాగులో మెలకువలను వివరించారు. ఆశించిన ఫల సాయం సాధించాలంటే భూసారాన్ని కాపాడుకోవాలి, పూర్తిగా రసాయనిక ఎరువులపై ఆధారపడితే నేల సారం దెబ్బతింటుందన్నారు. సేంద్రియ ఎరువు వాడకంతో నేలకు సత్తువ లభించడమే కాకుండా రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని చెప్పారు. పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు 50శాతం సబ్సిడీతో రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ ప్రారంభమైందన్నారు. రైతులందరూ పట్టాదారు పాసుబుక్కులు, ఆధార్ కార్డు తీసుకెళ్లి జీలుగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వెలుగోడు మండలానికి 185 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు కేటాయించారని చెప్పారు. క్వింటా ధర రూ.12,300 గాను 50 శాతం రాయితీతో రూ.6150. అలాగే 10 కేజీల జీలుగలు పూర్తి ధర రూ.1230 కాగా సబ్సిడీ రూ.615 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జీలుగ వేయడం ద్వారా భూమిలో పేరుకుపోయిన చౌడును తగ్గించవచ్చని అన్నారు. ఎకరాకు 10-12 కిలోల విత్తనం ఇసుకతో కలిపి చల్లడం వల్ల పొలం అంతా సమంగా పడుతుంది. దీనిని పూత దశలో కలియ దున్నడం వలన ఎకరానికి 9- 10 టన్నుల పచ్చిరొట్ట లభిస్తుంది అని ఏఓ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది రామకృష్ణ ,నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.

కార్యకర్తల సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: స్వర్గీయ నందమూరి తారక రామారావు అడుగుజాడలలో 43ఏళ్లుగా టీడీపీ కోసం పని చేస్తున్న కార్యకర్తల సేవలు మరువలేనివి అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ మహానాడు కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఒకవైపు పార్టీ బలోపేతం, మరో వైపు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునుపెన్నడూ లేని విధంగా శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 11నెలల్లోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కోట్లాది నిధులు మంజూరు చేసిన ఘనత ఎన్డియే కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ, నామినేటెడ్‌పదవుల్లో చోటు ఉంటుందన్నారు. నూతన మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బాధ్యతాయుతంగా పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలన్నారు. కడపలో మే 27, 28, 29 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ సూచ నలతో ఆళ్లగడ్డ టౌన్ సీఐ యుగంధర్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, స్థానిక పోలీసులు, సిబ్బంది సహకారంతో బృందాలుగా ఏర్పడి ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో సోమవారం కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 22 మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నగీన, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర - పాములపాడు : నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ సురేష్ కుమార్ రెడ్డి,పాములపాడు ఎస్ఐ సురేష్ బాబు, సిబ్బంది ఆధ్వర్యంలో ఇస్కాల గ్రామంలో సోమవారం తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సెర్చ్ ఆపరేషన్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు,రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం14 క్వార్టర్ బాటిళ్లను, సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని అసంఘిక, సంఘవిద్రోహుల శక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే పోలీసుల లక్ష్యమ్ పేర్కోన్నారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారికి మరమ్మతులు

మంత్రి బీసీ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎస్బిఐ ఎదురుగా జాతీయ రహదారి 544డి పై మోస్తరు వర్షం పడినప్పుడల్లా నీరు నిలిచిపోయి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి ఒకవైపు డ్రైనేజ్ కాలువ లేకపోవడంతో పాటు వర్షపు నీరు వెళ్లే దారి లేక రహదారి పైనే మోకాలు లోతు నీరు నిలిచిపోతుండడంతో వాహనదారులు ప్రజల కష్టాలపై పత్రికల్లో ఇటీవల పలు కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో ఈనెల 18వ తేదీన రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తిరంగా ర్యాలీ సందర్భంగా కొలిమిగుండ్లకు విచ్చేశారు. వర్షపు నీరు నిలుస్తు కుంటను తలపిస్తున్న ఎస్బిఐ ఎదురుగా ఉన్న రహదారిని రహదారి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కారణాలు, సమస్యలపై అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. రహదారిపై నీరు నిలవకుండా ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా రహదారిని తీర్చిదిద్దాలని, రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు స్పందించి సోమవారం ఉదయం జాతీయ రహదారికి మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మహానాడును విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 27, 28, 29న కడప నగరంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నంద్యాల నుండి వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పిలుపునిచ్చారు. సోమవారం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు ఫిరోజ్ ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గ మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ మహానాడు జరిగే ముందు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మినీ మహానాడు నిర్వహిస్తామని, అందులో భాగంగా నంద్యాలలో మహానాడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు వారి సలహాలు, సూచనలు ఇస్తే వాటిని మహానాడులో ప్రస్తావిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వి. రామచంద్రరావు,ఎవీఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తులసిరెడ్డి, మాజీ ఆర్ఐసి చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు. కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి, సాగునీటి వినియోగదారుల సంఘం చైర్మన్ ఇలియాస్, డాక్టర్ బాబన్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు మాబువలి, నాగార్జున, శ్రీదేవితో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఇరిగెల సోదరుల ఆధ్వర్యంలో

జనసేన సభ్యత్వ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. జనసేన తాలూకా సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డులను, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఇరిగెల సోదరులు మాట్లాడుతూ జన సైనికుల సంక్షేమం కోసం జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనతో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ప్రమాదవశాత్తు జనసైనికులు ఎవరైనా మరణిస్తే ఐదు లక్షలు వారి కుటుంబ సభ్యులకు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా జనసేన నాయకులు, రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్, ఉయ్యాలవాడ మండల నాయకులు దూదేకుల కొట్లో బాబు, దొర్నిపాడు మండల నాయకులు తిమ్మరాజు, జనసేన నాయకులు శేఖర్ రెడ్డి, హుస్సేన్ , బాదుల్లా, సంతోష్ తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల

వేతనాలు విడుదల చేయాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గత 14నెలలుగా పెండింగ్లో ఉన్న ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలని వేతనాలు పెండింగ్లో ఉండడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇంట్లో పుట్టక డవని పరిస్థితి ఉందని తక్షణమే వేతనాలు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీ కరించాలని ఎపి ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు సోమవారం ఆయన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో వైసిపి పాలనలో దాదాపు పది నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ఇప్పుడు నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉండడంవల్ల టి ఏ,డి ఏ లకు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. ఇలాగైతే ఈ సంస్థను ఎలా ముందుకు నడిపించాలన్నారు.ఇన్ని నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉంటే కుటుంబాలు ఎలా గడవాలని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై రాష్ట్ర స్థాయి అధికారులను కలిసిన స్పందన కరువైందన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ మంత్రి ఈ విషయంపై బడ్జెట్ విడుదలకు కృషి చేయాలి అన్నారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

హనుమాన్ జయంతి

వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-అవుకు : మండలంలోని నిచ్చెన మెట్ల గ్రామంలో ఈనెల 22వ తేదీన హనుమాన్ జయంతి మహోత్సవ 11వ వార్షికోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21 వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా బుధవారం రాత్రి 8గంటల నుంచి గ్రామంలో శ్రీరామ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు భజన బృందాలచే శ్రీరామ భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 22వ తేదీన శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో శ్రీ వీరాంజనేయ స్వామికి ఆకు పూజ విశేషాలంకరణ దూపదీప నైవేద్య నీరాజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి స్వామివారిని పల్లకిలో నిచ్చెన మెట్ల గ్రామ పురవీధుల మీదుగా కోలాటల నడుమన పల్లకి సేవ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

విశాలాంధ్ర- ప్యాపిలి : మండల పరిధిలోని సోమవారం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో రామాంజనేయులు, సునీత వీరి కుమారుడు మిద్ది మీద చరణ్ వయసు 10 సంవ త్సరాలు ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక స్థానిక పాఠశాలలో ఐదవ తరగతి చదివేవాడు వేసవి సెలవులు కావడంతో గ్రామ శివారులో ఉన్న కుంటలో కుంటలో ఈత నేర్చుకునే వాడు అయితే రోజు మాదిరిగా సోమవారం ఈతకు వెళ్ళాడు. చరణ్ నీటిలో మునిగిపోకుండా వీపుకు ప్లాస్టిక్ డబ్బా కట్టుకొని ఈత నేర్చుకునే వాడు. అయితే చరణ్ వీపుకు ఉన్న ప్లాస్టిక్ డబ్బా తీసేసి ఈతకు వెళ్ళాడు వెంటనే కుంటలో మునిగిపోయాడు. తోటి మిత్రులు గమనించి చరణ్ ను బయటికి తీశారు. అప్పటికే మృతి చెందాడు. విషయము తెలుసుకున్న తల్లిదండ్రులు కుమారుని చూసి శోకసముద్రంలో మునిగిపోయూరు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గ్రామమంతా విషాదం నెలకొంది.

తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

విశాలాంధ్ర - రుద్రవరం : గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాగ్య లక్ష్మి తెలిపారు. సోమవారం మండల ప్రజాపరిషత్ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కార్యదర్శులకు ఇన్ లైన్ క్లోరినేషన్, క్లోరినేషన్ టాబ్లెట్ ఏవిధంగా ఉపయోగించాలో తెలియజేశారు. ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకుల చుట్టూ క్లీన్ చేసి శుభ్రంగా ఉంచి ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలన్నారు. మన మిత్ర, క్యాంపెయిన్ సర్వే, వర్క్ ఫ్రం హెూం, హౌస్ ఓల్డ్ జియో ట్యాగింగ్ సర్వే, ఆధార్ లేని పిల్లల వివరాలు, మొదలైన సర్వేల పై సర్వేలు ఏ విధంగా చేయుచున్నారు అడిగి తగిన సూచనలు ఇచ్చారు. ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, పి ఆర్ ఏ ఈ కమల్ సాహెబ్ , ఏవో సుబ్రహ్మణ్యం, ఈవోఆర్డి సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో నగరపాలక అభివృద్ధి పనులను టెండర్ ద్వారా దక్కించుకున్న గుత్తేదారులు పనులను జాప్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మంత్రి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా గుత్తేదారుల వారీగా చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ టెండర్ వేసి, పనులు దక్కించుకుని పనులు ప్రారంభించకపోవడం ఎంత మాత్రం సబబు కాదని, జాప్యం చేయడం వల్ల ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపు ప్రక్రియ సులభ తరం చేస్తోందని, సిఎఫ్ఎంయస్ ప్రక్రియలో మున్సిపల్ బిల్లుల విషయమై నూతన విధానాన్ని తీసుకొస్తుందని వెల్లడించారు. గుత్తేదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఈ నెలాఖరులోగా నగరంలో అన్ని పనులను ప్రారంభించాలని సూచించారు. పనులు సకాలంలో పూర్తి కాకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, పనులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకోరావాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు చేయాలి : ఏపీ రైతుసంఘం

విశాలాంధ్ర - కర్నూలు: నల్లబార్లీ, తెల్లబార్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొనుగోలు చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జన్నాధం కోరారు. సోమవారం సీఆర్ భవన్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లబార్లీ పొగాకు కొనుగోలులో కంపెనీలు సిండికేట్‌గామారి రైతుల ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కంపెనీలచేత పొగాకును కొనుగోలు చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమ వుతున్నదని విమర్శించారు. పొగాకు కొనుగోలు చేయకపోవడం రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతుల ఆత్మహత్యలను సీరియస్‌గా తీసుకోవాలని, అన్ని రకాల పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కంపెనీలపై వత్తిడి తీసుకురావాలన్నారు. నందికొట్కూరు మండలంలో అగ్రిమెంట్ ప్రకారం పొగాకు కొనుగోలు చేయలేదని అనేక మంది రైతులు పొగాకును బస్తాలలో నింపి రోడ్డుమీద వడేసి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లాల్లో పొగాకు కంపెనీ దగ్గరకు అమ్మటానికి తీసుకొస్తే నాణ్యత లేదని ధర తగ్గించడంతో పొగాకును తిరిగి తీసుకెళ్లలేక తగలబెట్టిన ఘటనలు ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నల్లబర్లీ పొగాకు పండించిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రివర్యులు అచ్చెన్నాయుడు సమక్షంలో జరిగిన పొగాకు కొనుగోలు సమీక్ష సమావేశంలో నల్లబర్లీ పొగాకును కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం చేయరాదని, అగ్రిమెంట్ ఉన్నా లేకపోయినా పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు.వెంటనే మంత్రి ఆదేశాల అనుగుణంగా అధికారులు వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సీపీఐ ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, మల్లికార్జున తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ గ్రహణం పట్టిన గ్రామం

- చిన్నపాటి వర్షానికే నిలిచిపోతున్న రాకపోకలు
- అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బలి అవుతున్న గ్రామస్థులు
- అభివృద్ధికి ఆమడ దూరంలో బైరవాణికుంట

మండలంలోని నేలతలమరి పంచాయతీ పరిధిలో ఉన్న బైరవాణికుంట గ్రామం ప్రజాప్రతినిధులు, అధికారుల పాలకుల చూపులకు ఎంతదూరమై ఉందో తెలియదు గాని, గ్రామస్తుల వేదన మాత్రం కళ్ళను చెమర్చిస్తుంది. ఒక్క వాన పడితే చాలు ఈ గ్రామంలో జీవితం గల్లంతవుతుంది. మోకాళ్ల లోతు వరకూ నిలిచే మురుగు నీటిలో ప్రజలు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. బడికి వెళ్లే పిల్లలు, రోగులతో ఆసుపత్రికి వెళ్లే వృద్ధులు, గర్భిణులు అందరూ బురదలో నడవాల్సిన పరిస్థితి. ఏటా ఇదే గాథ. ఎన్నోసార్లు చెప్పినా పట్టించుకునే నాయకులే లేరు, అధికా రులు లేరు, ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం అని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన ప్రజలు ఎన్నిసార్లు తమ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించినా స్పందన మాత్రం శూన్యం. మండల స్థాయి నేతలు, అధికారులు ఎవ్వరూ సమస్యలపై పట్టించుకోలేరు. ఎన్నికలప్పుడు ఓట్లు అడిగే నాయకులు, ఎన్నికల తర్వాత అడిగిన సమస్యలకే దూరంగా ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాన్ని సంద ర్శించి, గ్రామ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు వాపోతున్నారు.

ఇక్కడ సమస్య రోడ్లతో మాత్రమే కాదు.. కరెంట్ సరఫరా కూడా మరీ దారుణం - ఇ.శివ శంకర్ గౌడ్, బైరవాణికుంట

రోజులో ఏ సమయానికి విద్యుత్ వస్తుందో, పోతుందో ఎవరికీ తెలియదు. గంటలకొద్దీ కోతలు, కనీస సమాచారం లేకపోవడం, దాంతో ప్రజలకు తలనొప్పిగా మారింది.

విద్యుత్ శాఖ అధికారుల వైఫల్యం - కె. తిమ్మానాయుడు గ్రామస్తుడు, బైరవాణికుంట గ్రామస్థుడు:

బైరవాణికుంట గ్రామంలో వర్షం పడితే తడిచే నేలకే కాదు. ప్రజల ఆశలకూ తడిసి ముద్దవుతోంది. కనీస అవసరాలు కూడా కల్పించలేని పాలనపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండల అభివృద్ధి కార్యాలయాని ముట్టడిస్తాం - సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు:

ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు స్పందించి రహదారి, డ్రైనేజీ, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయాని ముట్టడిస్తాం.

విశాలాంధ్ర - దేవనకొండ

ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న మధుమతికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కోటలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న మధుమతిని ఘనంగా శాలువతో, పూలే బొకే జ్ఞాపికతో సన్మానించడం జరిగింది. డాక్టర్ అయ్యాక దయతో ప్రేమతో పేదవారికి సహాయం చేయవలసిందిగా కోరారు. అధ్యక్షతన ఆక్వాటిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు హాజరై వారు మాట్లాడుతూ మాజీ సిమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గోరంట్ల రమణ, ఆక్విటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాము యాదవ్, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్ రావు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. అప్పుడే శారీరకంగా మానసికంగా ఉంటారన్నారు. ఇప్పుడున్న ఒత్తిడీలకు ఎంతోమంది గురి అవుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పోర్ట్స్ కోటలో మధుమతి ఎంబీబీఎస్ సీటు దక్కించుకోవడం చాలా గర్వకారణం అన్నారు ఇలాంటి ఎన్నో సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మధుమతి తల్లిదండ్రులు మద్దిలేటి, లక్ష్మి దంపతులు సిమ్మింగ్ కోచ్ నటరాజ్ రావు సుజాత దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆక్వాటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రమేష్, మాజీ అసోసియేషన్ నాయకులు రామ్నాథ్, సీనియర్ సిమ్మర్లు గఫర్ మియా, నాగరాజు, జిల్లా కోశాధికారి పి.దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్, రవి కుమార్, వెంకటేశ్వర్లు, శివరాం, రాఘవేంద్ర, బాలకృష్ణ, శివ, సిమ్మర్స్, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతులకు, ప్రజలకు అందుబాటులోలేని విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలంటూ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గంటలు కొద్ది కరెంటు లేక పోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. దీంతో విద్యుత్ శాఖ ఏఈ ప్రజలకు అందుబాటులో లేక ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో ఎవరికి తెలియదన్నారు. ఏఈకి ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని విమర్శించారు. కరెంటు పోతే రైతు సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిరాశకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ శాఖ ఏఈపై శాఖా పరమైన చర్యలు తీసుకొని రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, నర్సింహులు, నరసయ్య, లక్ష్మన్న, ఆంజనేయ, రాజు, మూకన్న తదితర రైతులు పాల్గొన్నారు.

హత్యకు సూత్రధారులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకు సూత్రధారులైన వారిని విచారించి తక్షణమే అరెస్టు చేయాలని మాదిగ సంఘాల జేఏసీ ఉపాధ్యక్షులు బొంది మడుగుల టీఎం రమేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి సుభాష్ చంద్ర మాదిగ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ కూడలి నుండి ర్యాలీ చేపట్టి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో దళితులపై దాడులు పెట్రేగిపోయాయని విమర్శించారు. జిల్లా ఆలూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య వెనకాల ఉన్న సూత్రధారులను విచారించి, తక్షణమే అరెస్టు చేయాలన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకు ప్రధాన సూత్రధారిగా వ్యవహరించిన అధికార పార్టీకి చెందిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేసి రిమాండ్‌కు వంపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ భరత్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. మాదిగ సంఘాల జేపీసీ నాయకులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 18 మేకలు మృతి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని పాండవగల్ గ్రామ పంట పొలాల్లో పిడుగుపాటుకు గురై 18 మేకలు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కొరవన్నగారి తిక్కయ్య 3 మేకలు, కప్పట్రాళ్ల రాందాసు 4, చింతకుంట నరసయ్య 3, జెల్లీ గోకర్ణ 4, జెల్లీ చిన్న లక్ష్మన్న 4 పలువురు రైతులకు చెందిన 18 మేకలు మృతి చెందాయి. పంట పొలాల్లో ఎరువు వేసేందుకు మేకల పెంట వేయడంతో భారీ వర్షం రావడంతో గుంపుగా ఉన్న మేకలపై పిడుగు పడిన తక్షణమే మేకలు ప్రాణాలు వదిలినట్లు మేకల కాపరులు తెలిపారు. అదృష్టవశాత్తు మేకల కాపరులు పిడుగు పడిన దృశ్యాన్ని చూసిన తక్షణమే అక్కడి నుంచి భయాందోళనతో గ్రామంలోకి పరిగెత్తారు. మేకల కాపర్లకు ఎటువంటి నష్టం జరగకపోడము అదృష్టమని చెప్పవచ్చు. మేకల మృతితో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే నష్టపరిహారాన్ని ఇచ్చి ఆర్థిక పరిస్థితుల నుంచి గట్టెక్కించాలని కోరుతున్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర- ఆదోని: ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పట్టణంలోని 42వ వార్డు కౌన్సిలర్ సీహెచ్ లోకేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో ఎన్నికల అబ్జర్వర్, జాయింట్ కలెక్టర్ నవ్య, ప్రొసిడింగ్ ఆఫీసర్ మౌర్య భరద్వాజ్‌ల ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ ఎన్నికలు జరిగాయి. చైర్‌పర్సన్ ఎన్నికకు ఎక్స్ అఫిషియో మెంబర్ వైసీపీ ఎమ్మెల్సీ మధుసూధన్, 34మంది వైసీపీ కౌన్సిలర్లు, ఇండిపెండెంట్ కౌన్సిలర్, టీడీపీ కౌన్సిలర్‌లు హాజరయ్యారు. చైర్‌పర్సన్ అభ్యర్థిగా 42వ వార్డు కౌన్సిలర్ సీహెచ్ లోకేశ్వరిని 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి ప్రతిపాదించగా 40వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్ బలపరిచారు. బీజేపీ మద్దతు దారు కౌన్సిలర్లు చిన్న, లలితమ్మ, సురేష్, పద్మావతిలతో పాటు మాజీ చైర్‌పర్సన్ శాంత కూడ గైర్హాజరు అయ్యారు. చైర్‌పర్సన్ ఎన్నికలో సీహెచ్ లోకేశ్వరి ఒక్కరే పోటీలో వుండడంతో ఏకగ్రీవంగా చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నట్లు ప్రొసిడింగ్ అధికారి మౌర్య భరద్వాజ్ ప్రకటించిన అనంతరం నియామక పత్రాలను చైర్‌పర్సన్‌కు అందజేశారు. అనంతరం నూతన చైర్‌పర్సన్ సీహెచ్ లోకేశ్వరితో మున్సిపల్ కమిషనర్ కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు.

అక్రమంగా అడ్మిషన్లు జరుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు చేపట్టాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాగంటి.రాజు, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగు ప్రజాపరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్, సబ్-కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మల్టి కలర్ పాంప్లేట్లతో మల్టి కలర్ ఫ్లెక్సీలతో ముందస్తు అడ్మిషన్లు జరుపుతూ ప్రచారాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారని వినతి పత్రం ద్వారా తెలిపారు. కిడ్డిస్, భాష్యం, అక్షరశ్రీ, శ్రీచైతన్య, ఇంటర్నేషనల్ వంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులు వసులు చేయడంతో పాటు ప్రభుత్వం ఎటువంటి జీవో ఇవ్వకముందే అక్రమ అడ్మిషన్లు చేసుకుని అడ్మిషన్లు క్లోజ్ అని విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాత పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, పరమేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏవో

విశాలాంధ్ర - కోడుమూరు: మండలంలోని గ్రామాలలో ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి ఎన్.రవిప్రకాష్ హెచ్చరించారు. గ్రామాల్లోని నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన మండలంలోని గోరంట్ల గ్రామంలో నకిలీ పత్తి విత్తనాల గురించి రైతులు, గ్రామస్తులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు, లూజు విత్తనాలు, బిల్లులులేని పత్తి విత్తనాలను ఎవరైనా గ్రామాల్లో అమ్మిన ఎడల అలాంటివి కొనరాదని సూచించారు. మండలంలో ఎక్కడైనా కూడా అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాల నుంచి ఇంట్లో తెచ్చి పెట్టుకొన్న పత్తి విత్తనాలను ఎవరైనా అమ్మినచో ఆర్ఎస్కే సిబ్బంది లేదా మండల వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతు తన సొంత పొలంకు తప్పనిసరిగా తమకున్న పొలం ఆధారంగా మాత్రమే విత్తనాలు ఉంచుకొనవలెనని, ఎక్కువ మొత్తంలో ఇంట్లో ఉంచుకొనరాదని తెలిపారు.

పది తరగతి సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లాలో పదో తరగతి, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్, ఓపెన్ ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సప్లమెంటరీ పరీక్షలకు మొదటి రోజు పరీక్షకు మొత్తం 3436 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2248 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 1188 మంది గైర్హజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షకు మొత్తం 13 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 12 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, ఒకరు గైర్హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ ఇంటర్ సప్లమెంటరీ పరీక్షకు మొత్తం 102మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 18 మంది గైర్హాజరయ్యారు. ఇరు పరీక్షలకు సంబంధించి మొత్తం 80 పరీక్షా కేంద్రాలకు గాను జిల్లా విద్యాశాఖాధికారి 05 పరీక్షాకేంద్రాలను, సహాయ కమిషనర్ 03 పరీక్షాకేంద్రాలను పర్యవేక్షించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు 33 పరీక్షాకేంద్రాలను పర్యవేక్షించగా, ఎలాంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని వారు తెలిపారు.

సంక్షిప్తం

ల్యాప్ టాప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ల్యాప్ టాప్ లను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు పెంపొం దించు కోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన ల్యాప్ టాప్‌లను ఇద్దరు విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను అందజేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ల్యాప్‌టాప్‌లు వినియోగించుకుని వారి కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా పాల్గొన్నారు.

22న జిల్లా మహానాడును విజయవంతం చేయండి : తిక్కారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఈనెల 22న కర్నూలులో జరుగు జిల్లా మహా నాడును జయప్రదం చేయాలని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.తిక్కా రెడ్డి కోరారు. సోమవారం ఆయన టీడీపీ కార్యాలయంలో పాత్రికే యుతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా టీడీపీ మహనాడు నగరంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో మహానాడు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 10 గంటలకు మహానాడు ప్రారంభం అవుతుందని, అన్ని నియోజక వర్గాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు.

ముగిసిన కౌలు వేలం పాటలు

విశాలాంధ్ర - తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలిలోని చెన్నకేశవ, ఆంజనేయ స్వామి ఆలయ భూములు రైతులు కౌలుకు సాగు చేసేందుకు సోమవారం పెరవలి రంగనాథ స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్.వీరయ్య అధ్యక్షతన వేలంపాటను ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణములో నిర్వహించారు. ఆలయంకు చెందిన 64 ఎకరాల 27 సెంట్ల భూమిని రైతులు కౌలుకు సాగు చేసేందుకు రూ.2.87 లక్షలకు వేలం పాట పాడారు. గతంలో ఈ భూములకు రూ 2.13 లక్షలకు వేలంపాట పాడారు. ఈ సంవత్సరం అదనంగా రూ.74 వేలకు ఎక్కువగా వేలంపాట పాడారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, సర్పంచ్ రవి, ఆలయ సిబ్బంది రాఘవేంద్ర, అర్చకులు వీరేష, మద్దయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పర్యవేక్షణ అవసరం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రజా ఫిర్యాదులు పరిష్కారమయ్యేంత వరకు సంబంధిత అధికారుల పర్యవేక్షణ అవసరమని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల సమస్యలకు సంబంధించి 26 అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, సర్వేయర్ నాగరాజు పాల్గొన్నారు.

వాల్మీకి ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రస్తుత సమాజంలో వివిధ రంగాల్లో వెనుకబడిన వాల్మీకి కులస్తులను చైతన్య పరుస్తూ అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ఉద్యోగస్తుల ప్రోత్సాహం, సహాయ సహకారాలు ఎంతగానో అవసరమని గమనించి ఎమ్మిగనూరు పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి వాల్మీకి ఉద్యోగుల సమావేశంలో వాల్మీకి ఉద్యోగుల నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బాల వెంకటేశ్వర్లు, మల్లన్న, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ బాబు, కోశాధికారిగా వాల్మీకి వెంకటరెడ్డి సలహాదారులు, ఉపాధ్యక్షులు, అదనపు కార్యదర్శిలు, కార్యనిర్వాహక సభ్యులతో పాటు గౌరవ సలహాదారులుగా వెంకన్న, ఉపాధ్యక్షుడు హుసేని పలువురుని కార్యవర్గంలో ఏకగ్రీవంగా చేర్చుకోవడం జరిగింది.

22న కిష్టాపురం ఆంజనేయ స్వామి జయంతి

విశాలాంధ్ర తుగ్గలి:మండల కేంద్రమైన తుగ్గలి సమీపంలోని కిష్టాపురం అటవీ ప్రాంతం లో ఈ నెల 22న ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి వడ్ల ప్రహ్లాద్ తెలిపారు. 21వ తేదీ ఉదయం నుండి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు 22వ తేదీ ఉదయం ఆలయంలో ఆలయ పెద్దలచే పూజలు సాయంత్రం 5.00 గంటలకు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రథోత్సవ అనంతరం స్వాముల వారికి తుగ్గలి గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఉత్సవాల హాజరైన భక్తులందరికీ వడ్ల వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తాదులు ఈ కార్యక్రమాన్ని తిలకించి, దేవుని కృపకు పాత్రులగుదురని తెలిపారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుంది

విశాలాంధ్ర -ఆలూరు: సంస్కరణలు పేరుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఉపాధ్యాయ ఐక్యవేదిక సంఘాల నాయకులు ఆరోపించారు. సోమవారం ఎంఈఓ కార్యాలయం దగ్గర నాగరాజు, బసవ రాజులు మాట్లాడుతూ ప్రతివారం జరుగుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా, సమీక్ష చేయకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, ఉత్తర్వులు జారీ చేయడం సరైన పద్ధతి కాదని ఉపాధ్యాయ సంఘాలు భావిస్తున్నా యన్నారు. ఉపాధ్యాయ సంఘాల ఏకాభిప్రాయముతోనే సంస్కరణాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21వ తేదీ డీఈఓ కార్యాల యాన్ని ముట్టడిస్తామని, 23వ తేదీన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ జాతర

విశాలాంధ్ర - ఆదోని : ఆదోనిలో వెలసిన శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ జాతర అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తాదుల మధ్య జరిగిందని ఆలయ ధర్మకర్త రాచోటి రామయ్య తెలిపారు. సోమవారం లక్ష్మమ్మ అవ్వ 93వ వెండి రథోత్సవానికి వేలాది మంది భక్తాదులు హాజరై తమ మొక్కులు తీర్చుకున్నారు. జాతర సంధర్భంగా బంగారు కిరిటంలో అవ్వ విగ్ర హం భక్తాదులకు దర్శనమిచ్చింది. ఉదయం నుండే అవ్వ దర్శనం కోసం వేలాది మంది భక్తాదులు క్యూలైన్‌లలో వేచి వుండి అవ్వను దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు వచ్చిన భక్తాదులకు ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆదోని సబ్‌కలెక్టర్ పాల్గొని, భక్తులకు అన్నదానం చేశారు. అవ్వ దర్శనం కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలతో పాటు నూతన వధూవరులు వచ్చారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండ ఆదోని డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పీజీఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ కొన్ని శాఖల అధికారులు వారం, 10 రోజులైనా చూడడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీడీపీఓ కర్నూలు అర్బన్, ఆదోని మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ కర్నూలు అర్బన్, డిప్యూటీ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ శాఖలకు సంబంధించి వారం నుంచి పది రోజులైనా అర్జీలను చూడలేదని, అర్జీలను చూడకుంటే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ప్రజల అర్జీలకు సంబంధించి నిర్లక్ష్యం చేయకూడదని, లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విజయవంతమైన అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: అవధూత శ్రీశ్రీ మహా యోగి లక్ష్మమ్మ అవ్వ జాతర పురస్కరించుకొని మహర్షి సిద్ద లింగేశ్వర స్వామి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు అల్కూరి పటం మహర్షి విజయ్ కుమార్ స్వామి సోమవారం మీడియాకు తెలిపారు. గత మూడేళ్ల పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అదృష్టంగా భావిస్తామన్నారు. దాన ధర్మాల్లే కన్నా అన్నదాన అత్యంత గొప్పదని నమ్మినందుకే సేవ కార్యక్రమాల్లో అలుకూరి మతం మహర్షి కుటుంబ సభ్యులందరం నిమగ్నమవుతున్నామన్నారు. భగవంతుని ఆశీస్సులతో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించే విధంగా ఛాయాచిత్రుల ప్రసాదించాలని ఆజ్ఞాపించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయం వైపు నడిపించిన ప్రతి దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ముగిసిన తర్వాత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు మంచినీటి సదుపాయాన్ని కల్పించడం జరిగిందన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమ నిర్వాహకుడు అల్కురిమతం మహర్షి విజయకుమార్ స్వామికి దాతలు సెలవు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.

విచారణ జరిపి న్యాయం చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 67 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికా రులను ఆదేశించారు.

క్షేత్ర సహాయకుల నియామకం

విశాలాంధ్ర - చాగలమర్రి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలములో ఖాళీగా ఉన్న క్షేత్రస్థాయి సహాయకులను నియమించినట్లు ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం గ్రామ పంచాయితులకు కొత్తగా నియమించబడిన క్షేత్రస్థాయి సహాయకులకు ఉత్తర్వు కాపీలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడిగినూరుకు బాబు, డి.వనిపెంటకు నరసింహుడు, మల్లెవేములకు నందిని, చిన్న వంగలికి నర్సిరెడ్డి, చిన్నబోధనంకు హితేశ్వర్ రెడ్డి, చింతలచెరువుకు గోవింద రెడ్డిలకు నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. సక్రమంగా విధులు నిర్రహించాలని కొత్తగా నియమితులైన క్షేత్రసహాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ ఖాశీం, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఒకరు డిబార్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలో పరీక్షల కోసం దరఖాస్తు 7277 గాను 6586 పరీక్షలు రాశారని ఎగ్జామినేషన్ అధికారి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో పకడ్బందీగా ఏర్పాటు చేశామన్నారు. ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

భారీ వర్ష సమయంలోఅప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల పరిధిలోని ఉరుములతో కూడిన భారీవర్షం కురుస్తున్నపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజల ప్రభుత్వం చేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా మట్టి మిద్దెలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. మెరుపు కనిపించగానే లేదా ఉరుము వినిపించగానే తక్షణమే భద్రమైన భవనంలోకి వెళ్లాలని సూచించారు. నేలకు దగ్గరగా ఉన్న రక్షిత ప్రదేశాలు ఉత్తమం. చెట్ల కింద, ఆశ్రయం తీసుకోవడం ప్రమాదకరం, ఎందుకంటే అవి మెరుపుకు గురయ్యే అవకాశం ఉంది. ఇంటిలో ల్యాండ్‌లైన్ ఫోన్‌లు, కంప్యూటర్లు వాడకూడదు. మొబైల్ ఫోన్‌ను ఛార్జింగ్‌లో పెట్టి మాట్లాడడం ప్రమాదకరం. తలుపులు, కిటికీల దగ్గర ఉండకూడదు, గాలి బలంగా వీచి అవి విరిగే అవకాశం ఉంటుందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనిస్తూ ఉండాలన్నారు. వర్షం ఉరుములతో కురుస్తున్నపుడు ప్రయాణం అవసరమైతేనే చేయాలని, వరద నీటిలో వాహనం నడపకూడదన్నారు.. అత్యవసర పరిస్థితుల్లో తాసిల్దార్ కార్యాలయం ముందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అత్యవసర సమయంలో ఈ నెంబర్ కు కాల్ 7799223243,7013008740 చేయాలనిప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

300 క్వింటాళ్లు జీలుగులు కేటాయింపు

విశాలాంధ్ర - రుద్రవరం : ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండలానికి 300 క్వింటాళ్లు జీలుగ విత్తనాలు కేటాయించారని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతు న్నందున రుద్రవరం మండలానికి పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలైన జీలుగా విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. ఎకరానికి 10 కేజీల విత్తనాల ధర 1230 రూపాయలు ఇందులో 50% సబ్సిడీ పోను 615 రూపాయలు రైతు చెల్లించాలని తెలిపారు. ఒక్కో రైతుకు ఒక్క ఎకరాకు 10 కేజీల నుండి గరిష్టంగా 5ఎకరాల వరకు 50 కేజీల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు రాబోయే రోజులలో మండలంలోని రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాధికారి తెలిపారు.

భారీ వర్షాల నేపద్యంలో ప్రజలంతా అప్రమతంగా ఉండాలి

విశాలాంధ్ర - పాములపాడు : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సుబ్బమ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ప్రజలు వర్షాలు కురుస్తున్నప్పుడు అత్యవసర సమయంలో మాత్రమే తప్పనిసరిగా బయటికి వెళ్లాలని, మట్టి మిద్దెఇల్లల్లో నివసిస్తున్న వారు,శిధిలావస్థకు చేరిన ఇళ్లల్లో నివసిస్తున్న వారు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపారు. వర్షాలు కారణంగా ఏవైనా ప్రమాదాలు సంభవించిన లేదా సహాయ సూచనలు అవసరమైన వెంటనే తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమును సంప్రదించాలని తెలిపారు, పాములపాడు తాసిల్దార్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్లు 9959863029, 9908535011, 7799293550 ఈ నెంబర్లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

పిడుగుపాటుకు 18 మేకలు మృతి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని పాండవగల్ గ్రామ పంట పొలాల్లో పిడుగుపాటుకు గురై 18 మేకలు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కొరవన్నగారి తిక్కయ్య 3 మేకలు, కప్పట్రాళ్ల రాందాసు 4, చింతకుంట నరసయ్య 3, జెల్లీ గోకర్ణ 4, జెల్లీ చిన్న లక్ష్మన్న 4 పలువురు రైతులకు చెందిన 18 మేకలు మృతి చెందాయి. పంట పొలాల్లో ఎరువు వేసేందుకు మేకల పెంట వేయడంతో భారీ వర్షం రావడంతో గుంపుగా ఉన్న మేకలపై పిడుగు పడిన తక్షణమే మేకలు ప్రాణాలు వదిలినట్లు మేకల కాపరులు తెలిపారు. అదృష్టవశాత్తు మేకల కాపరులు పిడుగు పడిన దృశ్యాన్ని చూసిన తక్షణమే అక్కడి నుంచి భయాందోళనతో గ్రామంలోకి పరిగెత్తారు. మేకల కాపర్లకు ఎటువంటి నష్టం జరగకపోడము అదృష్టమని చెప్పవచ్చు. మేకల మృతితొ రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే నష్టపరిహారాన్ని ఇచ్చి ఆర్థిక పరిస్థితుల నుంచి గట్టెక్కించాలని కోరుతున్నారు.

నిబంధనలను అనుసరించి సాధారణ బదిలీలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక అనంతరం సాధారణ బదిలీలు, స్వచ్ఛఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర తదితర కార్యక్రమాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి, సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, ఆ ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమించకుండ బదిలీల ప్రక్రియ చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణఆంధ్ర కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మాసంలో నీరు-మీరు అనే థీమ్ తో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న ట్యాంకులను అభివృద్ధి చేయడానికి డ్వామా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నీటి తోట్ల చుట్టూ బండ్ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ నెల 22వ తేదీన హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఈ నెల 22వ తేదీన నందికొట్కూరు పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, రామాలయం కోశాధికారి శిగరంబొట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఇందుకు సంబంధించిన బ్యానరును స్థానిక ధార్మిక సంస్థల ప్రతినిధుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం శ్రీ సీతారామాంజనేయ స్వామివారి మూల మూర్తులకు అభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషార్చనలు, హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర శ్రీ రామాలయం నుండి ప్రారంభమై శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం, కె.జి. రోడ్డు నుండి పగిడ్యాల బైపాస్ రోడ్డు మీదుగా శాంతి టాకీస్ నుండి తాలూకా కార్యాలయం మీదుగా తిరిగి రామాలయం చేరుకుంటుందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని అదేవిధంగా శోభాయాత్ర అనంతరం భక్తులందరికీ మహా ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల బాలయ్య, విశ్రాంత జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.మోక్షేశ్వరుడు, భాజపా సీనియర్ నాయకులు పారెడ్డి శివారెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, మేదరి వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్, యం. రాఘవ, ఒ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో కుంభాభిషేక పూజలు ప్రారంభం

విశాలాంధ్ర-పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు రాజగోపురం కలస పునః ప్రతిష్ట మహా కుంభాభిషేకం పూజలు సోమవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆలయ ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి,కిట్టయ్య స్వామిలతో పాటు సుమారు 20 మంది వేద పండితులతో పూజలు ఘనంగా ప్రారంభించారు. పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి కలశ్యములకు ప్రత్యేక పూజలు, అభిషేకములు, గోపూజ, గణపతి పూజ,అంకురార్పణ పుణ్య వాచము మొదలకు విశేష పూజలు యాగశాల ప్రవేశము చేసి హెూమం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్బయ్య స్వామి, గణేష్ స్వామి, రోహిత్ స్వామి, స్థానిక నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం రెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా పూలేటికుర్తి భోగేశ్వర శర్మ వారి శిష్య బృందం,గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఛలో విజయవాడ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం, ఛలో విజయవాడ కార్యక్రమానికి ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొనాలని సంఘం తాలూకా అధ్యక్షులు నరసరాజు పిలుపునిచ్చారు. సోమవారం నియోజక వర్గం శాసన సభ్యులు గిత్త జయసూర్య చలో విజయవాడ వాల్ పోస్టర్ ను ఉద్యోగస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజవర్గం లోని ప్రతి ఉద్యోగి ఛలో విజయవాడ కార్యక్రమం లో తప్పక పాల్గొనాలన్నారు. ఇప్పటికీ మరియు ఎప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక సంఘం ఏపీజిఈఏ అని అన్నారు. కె.ఆర్.సూర్యనారాయణ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యదర్శి భువనేశ్వరి, కోశాధికారి రాముడు, ఉపాధ్యక్షులు మద్దిలేటి, గుట్టలయ్య, మహబూబ్ బాష, కృష్ణమూర్తిలు జాయింట్ సెక్రటరీ సిరాజ్ అహమ్మద్, జాకీర్ హుస్సేన్, విఆర్ఓలు ఆనంద్, మనోహర్, బుద్ధకవి, అంజాద్ బాష, రంగన్న, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతులకు, ప్రజలకు అందుబాటులోలేని విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలంటూ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గంటలు కొద్ది కరెంటు లేక పోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. దీంతో విద్యుత్ శాఖ ఏఈ ప్రజలకు అందుబాటులో లేక ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో ఎవరికి తెలియదన్నారు. ఏఈకి ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని విమర్శించారు. కరెంటు పోతే రైతు సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిరాశకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ శాఖ ఏఈపై శాఖాపరమైన చర్యలు తీసుకొని రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, నర్సిం హులు, నరసయ్య, లక్ష్మన్న, ఆంజనేయ, రాజు, మూకన్న తదితర రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో నగరపాలక అభివృద్ధి పనులను టెండర్ ద్వారా దక్కించుకున్న గుత్తేదారులు పను లను జాప్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లా యిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మంత్రి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా గుత్తేదారుల వారీగా చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ టెండర్ వేసి, పనులు దక్కించుకుని పనులు ప్రారంభించక పోవడం ఎంత మాత్రం సబబు కాదని, జాప్యం చేయడం వల్ల ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపు ప్రక్రియ సులభ తరం చేస్తోందని, సిఎఫ్ఎంయస్ ప్రక్రియలో మున్సిపల్ బిల్లుల విషయమై నూతన విధానాన్ని తీసుకొస్తుందని వెల్లడించారు. గుత్తేదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఈ నెలాఖరులోగా నగరంలో అన్ని పనులను ప్రారంభించాలని సూచించారు. పనులు సకాలంలో పూర్తి కాకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, పనులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకోరావాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఉమా మహేశ్వర స్వామికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, యాగంటిపల్లె ఉప ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులుగా కలాం

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలో టిడిపి సంస్థగత కమిటీని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం ప్రకటించారు. వెలుగోడు మండలం అధ్యక్షులుగా మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు ముల్లా అబ్దుల్ కలాంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలం ప్రధాన కార్యదర్శిగా గుంతకందాల గ్రామానికి చెందిన వెంకట రమణ ను, వెలుగోడు టౌన్ క్లస్టర్‌గా, ఖలీల్ ఖాన్ నియమించారు. వెలుగోడు పట్టణ టిడిపి అధ్యక్షులుగా మోమిన్ రసూల్‌ని, టౌన్ ఉపాధ్యక్షులుగా మాజీ ఎంపిటిసి వీరభద్రుదును ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణంలో తీరంగా ర్యాలీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ముష్కర పాకిస్థాన్‌పై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ విజయ వంతమైన నేపథ్యంలో యుద్ధంలో పాల్గొంచుకున్న త్రివిధ దళాలకు కృతజ్ఞతాభినందనలతో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్ సెంటర్ వరకు భారీ తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అమరులైన సైనికులకు ఘన నివాళులు అర్పించారు. భారతదేశానికి సైనికులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు షబానా, టిడిపి నాయకులు వేణుగోపాల్, శివప్రసాద్ రెడ్డి, అబ్దుల్లాపురం బాష, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, వైద్యాధికారులు రాయుడు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

22న హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : ఈ నెల 22న హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. సోమవారం జూపాడు బంగ్లాలో బ్యానరును స్థానిక భక్త మండలితో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారుమంచాల గ్రామంలోని ఉదయం శ్రీఆంజనేయ స్వామివారి మూల మూర్తులకు అభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషార్చనలు, హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర గ్రామంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. పాచాలోకేశ్వర రెడ్డి,పాల రాముడు, అర్చకులు జితేంద్ర, జనార్దన్ రెడ్డి, బాబురెడ్డి, దివాకర్ రెడ్డి, మందడి సుబ్బారెడ్డి, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, బాబు, పవన్, శేఖర్ పాల్గొన్నారు.